# సీతకి పద్ధెనిమిదేళ్ళు

శ్రీ యర్రమిల్లి రామచంద్రరావు

సీత పెండ్లి. సీత! పాపం. యవ్వనంలో ఎంతో అందంతో వూగులాడుతూ మధు పర్కాల కుచ్చుళ్ళు కాళ్ళల్లోపడుతూ నడుస్తూంటె ఎవరోపాడుతూనట్టు కనిపించేది. ఎందుకో ఆపిల్ల కళ్ళలో ఆ భయం. సీతా ఎంత చిన్నతనంలో ఎన్ని చింతలు నీకళ్ళలో, నీముఖంలోని మాధుర్యాన్ని మింగే రాక్షసి ఎవరా అని?

సీత పడుకున్న పక్క Bed of Roses కాదేమో అనిపించింది ఆనాడే! కాని ఎలా? సీత ముఖంలోని కళ్యాణపు సింధూరం కాటికలా మెరసేది. సీత కస్తూరి కదా అని ఆనందం నాకు. సీత కాటుక నీళ్ళు చనుకట్టపయిం బడడం నేనే చూడగలిగానని గర్వంకూడ—రెండు సంవత్సరాల పాటు వి వా హ మా ధు ర్యం (వుం టె) చూసిందేమో.

పాపం! అతను ఎంతో ఆదరించే వాడేమో. ఆదరించడానికి అతనికి స్వతంత్రత ఏముంది? చదువుకున్నాడు. అందుకే అలా అయిపొయ్యాడా? సంస్కారంలో సీతే అతని మించిందనిపిస్తుంది.

ఆ ఇంట్లో సీతని చూస్తే! ఏం చెప్పగలను? అందరికి అన్నీ చేసి, అందరి మెప్పు పొంది, భర్త సంగతి చూడాలి. అంత ఇంట్లో సీత పెద్దదా? అన్ని బాధ్యతలా అంత లేత లతల లలితకి, ఇదే నా జీవితం?

సీతా! నీకళ్ళకి! అవును. సీతలాంటివాళ్ళు ఎందరో! అసలు సీత ఎవరు?

ఎవరు సీత? నాకేం కావాలి. ఇంకోరికేం కావాలి? ఎందుకు కావాలి? ఎవరేనా అంతే! ఇదంతా ఓ 'మిస్టరీ'? నిజమా? ఏది నిజం? ఏది యదార్థం? ఎందుకు వాస్తవాలని వెతుక్కొని వైగటుచెందడం తప్ప? మరెందుకు పనికొస్తాయ్? ఎవరేనా 'పిచ్చి' అంటారు. అవును వాళ్ళకేం తెలుసు?

ఎక్స్టసీ చిత్రాల్లో జీవితంలో హాయినిచ్చే 'స్వీట్' బాధ ఎంత ఎత్తుల్లో వుంటుందో.

పదహారు సం॥ సీతకి ఒక కొడుకు. అప్పుడే అని నాకు తోచింది కాని వాళ్ళకి సంతోషమేనేమో. కాని ఆ కొడుకుకి తీరని రోగం. సీత అప్పుడే ఓ తల్లి! ఆ హృదయ వేదన. ఎవరికి కావాలి? స్వతంత్రతే లేని, స్వానుభవమేలేని ఆలేమిటో వాళ్ళకి ఆ అబ్బాయి బాధే! చూసేవాళ్ళకి కాని తల్లికి కాదేమో! అందుకే అన్ని సౌఖ్యాలు త్యజించి ఆ కొడుకుని ఆరోగ్యవంతుడిగా చేసిన సీత ప్రయత్నం—

....ఒవ్వో కన్నతల్లి హృదయం--! ఇంతలో సీత తండ్రి అంతరించడం....ఆమె పుట్టింటి ప్రయాణం—తల్లికి జబ్బు—

కె. జి. ఆసపటాల్‌లోవున్న తల్లికి కొడుకుతో attend అయ్యేది సీత. తల్లి మూలుగులకి తల్లడిల్లిపోయేది ఆలేత సీత హృదయం. ఆరోజు అర్ధరాత్రి, చీకటి రాణి—సీత తల్లి "అమ్మా"అని అంతరించింది.

ఆకేక వినలేక మళ్ళీ తల్లిని చూడకుండానే ఆ కొడుకుని వదలి— desparate సీత, గదిలోంచి చీకటి సముద్రంలోకి దూకింది—

నర్సులు చచ్చిపోయిన తల్లిని చూస్తున్నారు. విచారిస్తున్నారు. ఎందుకు? ఏమిటి లాభం?

ఆ ఏడుస్తున్న పసిగుడ్డుని ఎవరూ చూడరేం? చచ్చిపోయిన వాళ్ళమీదేకాని దయ సానుభూతి చూపలేరు కాబోలు లోకం!

అప్పటికి వాళ్ళకి సీత జ్ఞాపకానికి వచ్చింది.... వెతికారు ఈ లోకాన్నే మరిచిపోయిన ideal సీతని. ఏమిటి కష్టం! మేం వున్నాం ఆదరిస్తాం అంటారు? కాని ఏమిటి అ ఆదరణ? ఆ పూటకి, లేక ఆ రోజులు చూడడం ఆదరణా? లేరు.

ఎవరిని ఎవరు ఆదరించగలరు?

ఈ మాటల ధ్వనులు సముద్రాల కెరటాల చప్పుళ్ళ విరుపులలో సీతకి వినిపించాయా?.... మళ్ళీ ఆసుపటాల్ బెడ్‌మీద—ఆ తల్లిపోయిన బెడ్‌మీద సీత! అమ్మో! సీత మళ్ళీ తల్లిలాగునే అగుపించింది....కాషీ, కొడుకు కళ్ళు తెరిచేలా చేసాయి ఆవిడని. "అమ్మా" అని tepeat చేస్తోంది—"అమ్మా" అంటున్నాడు ఆపసిపాప-వెంటనే ఆ వెచ్చని హృదయానికి ఆ పాపని అద్దుకుని పాలు ఇచ్చి—

పాపం. సీతా. నీబాధ ఈ మర్యాద లోకానికేం తెలుసు!

ఇంతలో సీత మామగారు వచ్చారు. సీతని తీసుకువెళ్ళారు. సీతకి ఎవరిప్పుడు? ఆ భర్తా!

ఎందుకు అసలీ ప్రపంచంలో లేని భర్త.... పిచ్చి. అన్నీ పిచ్చి పనులు. సీత ఆ సంకెళ్ళతో వున్న భర్తని చూసి భోరున ఏడ్చింది.

....వళ్ళోవున్న పాప ఒక్క ఏడుపుతోనే తన రోగంనుండి విముక్తి చెందాడు. అక్కడి సీత—లేని పాపకోసమే ఏడుస్తోందా? అలావున్న భర్త కోసమా? లేక తనకోసమా? నిజంగా తెలిసి నలిగిపోతున్న జీవి ఎవరు? ఎన్ని Shocks సీతకి—తల్లి, తండ్రి, కన్నకొడుకు, భర్త కూడానా!? ఆ స్థితిలో సీత గనకే భరించింది. తన ఆరోగ్యాన్ని స్వార్థాన్ని తన స్వంత ధనాన్ని త్యాగం చేసింది **భర్త** జబ్బు నయంకోసం. సీతా! సీతాదేవిని **మించావ్** సుమా!

స్వార్థం అంటారు. ఏది స్వార్థం? త్యాగాలు చేస్తారు దేశభక్తులు. సీతలాంటి కష్టాలు ఎంతమంది దేశభక్తుల కొచ్చాయి? అన్నికషాలలోను కలతనేది ఒకరికీ కనిపించనీకుండా కళ్ళమ్మంట నీరు కారకుండా, కావేరినదిలా, నిశ్చలమైన గోదావరిలా, గౌతమీలో కృష్ణ కెరటాలలో నడుపుతోంది జీవిత నౌకను! కొడుకుకన్న, అన్నిటికన్న భర్త జీవితమే తనకు సౌభాగ్యంగా తలచిన

తెల్లటి పువ్వు? సీతరంగు తెల్లగా వుండదు కాని ఎన్ని తెల్లటి స్వచ్ఛమైన గుణాలు సీతవి!

భర్త జబ్బు నయంకోసం అహోరాత్రులు తపించి ఆభగవాన్‌ని ప్రార్థించి,—ఎన్ని రాత్రులు, వెన్నెల రాత్రులు వెలుగు లేకుండా ఒంటరిగా, లోతు హృదయంతో, ఎవరిని Rust చెయ్యకుండా--అబ్బా! నీ తానీ పదునెమిదేండ్ల జీవితంలో ఎన్నిఅనుభవ కెరటాలు, భర్త పిచ్చి చేష్టలకి తన మానం పోయినట్టే!....ఎంతకుంగిపోయ్యేదో!

భర్త ఇంటోలేనప్పుడుకూడ ఆ అయిదు మాసములు అందరికి అ ర వ చా కి రీ చే సి—"అయ్యో"! తను ఇక్కడ భర్త ఆసుపత్రిలో—

బాగయి వచ్చాడు భర్త. సీత కళకళలాడుతూ ఎంతో విషాదంతో భర్తకు ఎదురు వెళ్ళి!.... ఎంతో—ఆరాత్రి!....ఒంటరి సీత!....అనుకుందా కాని....డాక్టర్లు! ఎంత బాధిస్తారు రోగులని! రోగాలే, జబ్బులే నయమేమో ఈ డాక్టర్ల ట్రీట్‌మెంట్‌కన్న! వెన్నెలని, వెలుగుని. చంద్రుడిని, ప్రేయసినీ, పువ్వులనీ వేరుచేసే డాక్టర్లూ—పాపం! వాళ్ళకి మాత్రం ఏం తెలుసు గుడ్డిమందులివ్వడం తప్పితే. మనస్సుని అర్థంచేసుకునే చదువులు, కాని అవి మాత్రం ఏం వున్నతం—? చదువులు! అర్థంలేనివి చదువులు! అనర్థాలు తెచ్చే చదువులు conflit తో బాధలతో జీవితాలనే బలిపుచ్చుకునే చదువులు, చలం చదువులు! చదువుకోనివాళ్ళే నయమేమో!

ఆరాత్రి సీత! అశోకవనంలోని సీతని జ్ఞాపకానికి తెచ్చింది. ఇంటో భర్త!....సీత!....సీత భావాలు, భావనలు అతిసున్నితాలు!

భర్త బాగా నయమయ్యాడు. వాళ్ళింటికి నేను అతిథిని. సీత వద్దన—సీతా!....ఎంత లోతుగల నదని. తొణకవ్!—

సంతోషంలేదు. విచారం అసలే లేదు. ఈ మెట్లన్నీ దాటిపోయిందా ఆమె! సీత పెట్టిన "డిన్నర్"—సీత చూస్తుంది—అదోలా—ఎవరు చూడగలరు అలా! సీతేనేమో!—సీత ఒకప్పుడు అతి సంతోష సమయంలో నాపక్షనవుండి నవ్వించింది. అన్నీ తెలిసిన సీత ఎంత ఆనందమైన విషయంలో ఆ పూలబంతితో పలకరించింది నన్ను. ఒహోహో సీతా! నీలో నవ్వుల నావలు, పువ్వుల పాన్పులు వున్నాయ్. నాకు తెలుసు. నాకు తెలుసనని నీకు తెలుసా! ఆదే బాధ నాకు! ఆ బాధలో వుండే హాయే నాజీవితం.

మళ్ళీ సీత భర్తతో జీవితనౌక నడిపించి కొన్నాళ్ళు. ఎంతో బావుంది వాళ్ళ జీవితం అనుకున్నాను. కొత్త సీతని చూస్తాను. ఆనందంతో వూగులాడే అందాల రాణిని చూస్తాను అనుకున్నాను. అనుక్కున్నాను. అంతే

సీత గర్భిణీ మళ్ళీ—మళ్ళీ కొడుకు—భర్త జబ్బు మునపటికన్న ఎక్కువయింది. సీత కొడుకు అలా జబ్బువాడేమో, భర్త సంకెళ్ళతో పడివున్నాడు. పిచ్చివాడయ్యాడు మళ్ళీ—ఏమీ తినడు—కొడతాండదర్ని—ఎవర్ని పోల్చుకోలేడు. మందులేదు.

ఆగదిలో దిక్కులేనివాడిలా పడేసారు. సీత తపించి కృశించిపోతోంది. మళ్ళీ ఆవిడ జీవిత నాటక దృశ్యాలు repeatఅవుతున్నాయా!?

మొన్న చూడడానికెళ్లాను. సీత చదువుతో, వే ద న తో, ని ం డు హృ ద య ం తో పాలు తాగమంటోంది ఆ భర్తని—తాగించాం సీత కన్నీళ్ళని—! "తాగండి" "తాగరు ఇలాగే రోజు" అన్ని నాకేసి బాధతో చూసిన చూపు—!

ఎంత బాధో! భగవాన్—నువ్వే వుంటె సీతని కరుణించు. ఆసీత ప్రేమని, నిశ్చయాన్ని నిలపవ్. సీతకి శాంతి ఎప్పుడు? అసలు వుందా?

సీత—బాధ స్నేహితురాలు.


## కాసా.

ఈ ఔషధము, శ్వాసకాసం, మొగలగు కాసం, దగ్గు, పొడిదగ్గు, కఫం, గొంతు కమ్ముట, గొంతునొప్పి, గొంతురణం హృదయమునందు దడదడంపులు, బలహీనము, క్షయరోగములు, పిత్త కఫవాత రోగములు, బహుకాలముగా అవస్థపెట్టి హృదయ వ్యాధులు, శ్వాసనాడులందును ఊపిరి తిత్తులందును యేర్పడియుండు ఆరని రణములు మొదలగు వాటిని పోకార్చును. యెగతెగని దగ్గువల్ల, కలుగు బలహీనము, జ్వరము, తలనొప్పి, శరీరము చల్లనై చెమట పట్టుట, కండ్లు లోనికిపోవుట మొదలగు దుర్గుణంబులను కడుశీఘ్రముగా మాన్పును. కఫమునందు రక్తముపడుట. కఫము పసుపు వన్నెతోకలసి గెడ్డలు గెడ్డలుగా పడుట మొదలగువాటిని నవరించును. నడిచినట్టయిన అయాసము పొందుట, ఉపిరాడ కష్టపడుట, చేతులు కాళ్లు అసక్తి, బలహీనము మొదలగు వాటిని కందితముగా గుణపరచి రక్తమును శుద్ధిచేసి, శరీర దశలను బలపరిచి, నరములను బిగించి యౌవ్వన వంతులుగా చేయుననుటలో సందియములేదు. ఒకతూరి పరీక్షించిన దీని తత్వమున్ను యదార్థమును గ్రహించగలరు, దీనికి మించిన మందులేదని మేము గ్యారంటీగా చెప్పగలము.

దీనిని మళయాళ మూలికలచేతను లోహభస్మములచేతను ఆయుర్వేదశాస్త్ర రీతిని అనుభవ ప్రసిద్ధమై తయారింపబడినందున, ఇదిగుణమిచ్చు ననుటలో సందియం బుండదు. పరీక్షించుడు పరీక్షించుడు, స్త్రీ. పురుషులు ఉపయోగించ వచ్చును.

30 దినములకు (60 పూటలకు) రాగల మందుబుడ్డి రు. 2-8-0

## ధనలక్ష్మి అండు కో.

నెం. 6 లాయర్-చిన్నతంబి మొదలివీధి సౌకారుపేట పోస్టు, మదరాసు.


Bodhi